నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 5, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES

# మరోసారి అధినేత



- ఈ నెల 13 నుంచి సీఎం కేసీఆర్ రెండో విడుత ప్రచారం
- 17 నుంచి ఉమ్మడి జిల్లాలో మరో ఏడు చోట్ల ప్రజా ఆశీర్వాద సభలు
- 7న మంథని, పెద్దపల్లిలో..

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మరోసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా ఆశీర్వాద సభలకు రానున్నారు. ఈ నెల 13 నుంచి రెండో విడుత ప్రచారానికి శ్రీకారం చుడుతున్న ఆయన, 17వ తేదీ నుంచి ఏడు చోట్ల సభల్లో పాల్గొననున్నారు. 17న కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, 20న మానకొండూర్, 24న రామగుండం, 26న జగిత్యాల, వేములవాడలో సభలకు హాజరుకానున్నారు. కాగా, మొదటి విడుతకు సంబంధించి గత నెల 15 హుస్నాబాద్, 17న సిరిసిల్ల, ఈ నెల 2న ధర్మపురి, 3న కోరుట్లలో హాజరు కాగా, ఈ నెల 7న పెద్దపల్లి, మంథనిలో జరిగే సభలో పాల్గొననున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 4(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**





కోనరావుపేట మండల కేంద్రంలో ర్యాలీగా వస్తున్న మహిళలు



కోనరావుపేట : నిమ్మపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు



చొప్పదండి: మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే సుంకె

..మధ్యపేజీలో



# గడపగడపకూ..

## ప్రచారంలో హోరెత్తిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

ప్రచారంలో హోరెత్తిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

కోనరావుపేటలో చల్మెడ లక్ష్మీనర్సింహారావు, చొప్పదండిలో సుంకె రవిశంకర్

వీర్నపల్లిలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, తంగళ్లపల్లిలో సెస్‌చైర్మన్ చిక్కాల

సిరిసిల్లలో జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ కళ ప్రచారం

నీరాజనం పడుతున్న జనాలు

బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీలకు అందని విధంగా దూసుకుపోతున్నారు. ఎక్కడ చూసినా జనం నీరాజనం పడుతున్నారు. ఒక పక్క నామినేషన్ల పర్వం ప్రారంభమైనప్పటికీ కొన్ని పార్టీలు ఇంకా తమ అభ్యర్థులను కూడా ప్రకటించని పరిస్థితుల్లో ఉండగా, బీఆర్ఎస్ అభ్యర్థులు నిత్యం జనంలోనే ఉంటూ వారి మన్ననలు పొందే ప్రయత్నంలో ఉన్నారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలతోపాటు ఇల్లంతకుంట, బోయినపల్లి మండలాల్లో పార్టీ కార్యకర్తలు కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఆ పార్టీ ఇచ్చిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు.

**- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ)**



చొప్పదండిలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న సుంకెరవిశంకర్

.. 12లో

## కాంగ్రెస్‌ను నమ్మద్దు.. ఆగం కావద్దు



- బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటేస్తే పథకాలు బందయితయ్
- కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష
- కారు గుర్తుకే ఓటేసి ఆశీర్వదించండి
- వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం
- మల్కపేటలో కార్యకర్తల సమావేశం

కోనరావుపేట : నిమ్మపల్లిలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

## రామన్నకే జైకొడుతున్న జనం

- మరోసారి పట్టం కడుతామంటున్న ప్రజానీకం
- పలు గ్రామాల్లో కులసంఘాల మద్దతు
- లక్షకు పైగా మెజార్టీ అందిస్తామని వెల్లడి
- జోరందుకున్న పార్టీ శ్రేణుల ప్రచారం
- అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ఓట్ల అభ్యర్థన

.. 5లో



గంభీరావుపేట మండల కేంద్రంలో సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ విజయ, నాయకులు